క్లుప్తంగా

అభినందనీయం



రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తున్న సిద్ధేశ్వర్

తరిగొప్పుల: అమ్మ ఫౌండేషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని, ముందు కూడా కొనసాగాలని బుస్స సిద్ధేశ్వర్ కేదార్ కోరారు. ఎన్నో రోజుల కలగా మిగిలిన జనగామ అమ్మ ఫౌండేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సొంత ఖర్చులతో చేయించారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఫౌండేషన్ వ్యవస్థాప అధ్యక్షుడు మంతెన మణికుమార్‌కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ ఫౌండేషన్ తరఫున బుస్స సిద్ధేశ్వర్ కేదార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

పండ్ల పంపిణీ

జనగామ: తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆవిర్భావ వేడుకలను పట్టణంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చంపక్ హిల్స్‌లోని మాతా శిశు సంరక్షణ ఆస్పత్రిలో పండ్లు, పాలు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. అనంతరం ఆ శాఖ జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తీక్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామన్నారు. జిల్లా కార్యదర్శి తుంగ కౌశిక్, పట్టణ అధ్యక్షుడు వేంపటి అజయ్, విజయ్, నాయకులు పాల్గొన్నారు.

భూమిపూజ



జనగామ: పట్టణంలోని 28వ వార్డులో పలువురు లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మాజీ కౌన్సిలర్ మహ్మద్ సమద్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోటా కింద మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. రాజశేఖర్, ఇస్మాయిల్, సుమేర్ పాల్గొన్నారు.

'రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవి ఇవ్వాలి'



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న గణేశ్

పాలకుర్తి: ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న తనకు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్, లేదా డైరెక్టర్ పదవి ఇవ్వాలని రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్, వరంగల్ పార్లమెంట్ అడిషనల్ ఇన్‌చార్జ్ పులి గణేశ్‌గౌడ్ కోరారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి పని చేస్తున్న నాయకులకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరాగిని కుమారస్వామి, జలగం కుమార్, దేశగాని నాగరాజు, బైకానీ ఐలేష్, మొలుగిరి యాకయ్య, పెనుగొండ రమేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

'దాడి అవాస్తవం'

బచ్చన్నపేట: ఇటుకాలపల్లి గ్రామంలో పానాది విషయంలో అత్కూరి లింగయ్యపై దాడి చేశామనేది అవాస్తవమని ఆ గ్రామ రైతులు రాసూరి ఐలయ్య కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ లింగయ్యకు, తమకు ఒకే వ్యక్తి భూమిని విక్రయించాడని ఆ సమయంలో పానాది కూడా తీసుకున్నామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా పానాది గుండా నడుస్తున్నామని, ప్రస్తుతం నడవకూడదని చెబుతున్నాడని అన్నారు. పానాది విషయంలో రెవెన్యూ అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఐలయ్య కుటుంబ సభ్యులు యాదమ్మ, లావణ్య, రజిత ఉన్నారు.

ముళ్ల పొదల తొలగింపు



జఫర్‌గఢ్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌కు సంబంధించిన రహదారికి ఇరువైపులా పెరిగిన ముళ్ల పొదలను అధికారులు డోజర్ ద్వారా బుధవారం తొలగించారు. కొద్ది రోజుల నుంచి బస్టాండ్‌లోకి ఆర్టీసీ బస్సులు వస్తుండటంతో ప్రయాణికులకు రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు ఇబ్బందికరంగా మారాయి. దీంతో డోజర్ ద్వారా వాటిని తొలగించి చదును చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిళి, వరంగల్–1 డిపో వీబీఓ పట్టపూరి నాగేశ్వర్ పాల్గొన్నారు.

పాఠశాల జోన్‌లో ప్రమాదకర మలుపు

● స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని డిమాండ్



మండల కేంద్రంలో ప్రమాదకరంగా ఉన్న ములపు

లింగాలఘణపురం: లింగాలఘణపురం–బండ్లగూడెం రోడ్డులో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌కు వెళ్లే రోడ్డు ప్రాథమిక పాఠశాల దాటిన తర్వాత ఉన్న మలుపు ప్రమాదకరంగా ఉంది. లింగాలఘణపురం నుంచి బండ్లగూడెం వైపు వెళ్లే వాహనాలకు బండ్లగూడెం నుంచి లింగాలఘణపురం వైపు వచ్చే వాహనాలు కనిపించకుండా మలుపు ఒక్కసారిగా ఉండడంతో పాటు మూలవద్ద చెట్ల పొదలు ఉన్నాయి. దీంతో ప్రమాదాలు తరుచుగా జరుగుతున్నాయి. ఇటీవల మండల కేంద్రానికి చెందిన ఏఈఓ స్పందన వారం రోజుల క్రితం విధులు ముగింపుచుకుని బండ్లగూడెం నుంచి లింగాలఘణపురం స్కూటీపై వస్తుండగా ఎదురుగా వచ్చిన టాటా బల్లోరా వాహనం ఢీకొనడంతో స్వల్ప గాయాలయ్యాయి. అదేవిధంగా రెండు రోజుల క్రితం అదే మలుపు వద్ద ఆర్టీసీ బస్సు, కారు ఢీకుని స్వల్పంగా కారు ధ్వంసమైంది. అదృష్టవశాత్తు ఎవరికి ఏమీ గాయాలు కాలేదు. ఇదిలా ఉండగా మండలంలోని అన్నీ గ్రామాల నుంచి విద్యార్థులు మోడల్ స్కూల్‌కు వెళ్తుంటారు. మండల కేంద్రంలోని పిల్లలు ప్రాథమిక పాఠశాలకు వెళుతుంటారు. ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కళ్ల ముందే ప్రమాదాలు జరిగాయి



తన కళ్ల ముందే రెండు, మూడు ప్రమాదాలు జరిగాయి. అదృష్టవశాత్తు ఎవరికి అంతపెద్ద గాయాలు కాలేదు.. నిత్యం నా షాపు ముందే ఇలాంటి సంఘటనలు జరుగుతుండడంతో ఎప్పుడు ఏ పెద్ద ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. అధికారులు స్పందించి త్వరగా స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి.

– లింగాల వెంకటేశ్, స్థానికుడు

ఆలయానికి మకరతోరణం అందజేత



మకర తోరణం అందజేస్తున్న దాతలు

చిల్పూరు: పల్లగుట్ట గ్రామంలోని బస్‌స్టాప్ సమీపంలో ఉన్న పోచమ్మ దేవాలయానికి బుధవారం పెంబర్తికి చెందిన కూరోజు సంపతాచారి–అన్నపూర్ణ దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి రూ. 60 వేల విలువైన మకర తోరణం అందజేశారు. చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు సూచనల మేరకు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ శ్యాం సుందర్‌రెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో అర్చకుల వేద మంత్రాల నడుమ పోచమ్మ విగ్రహానికి మకర తోరణాన్ని అలంకరించారు. కార్యక్రమంలో కూరోజు నాగాంజనేయులు, కేశోజు నిరంజనాచారి, వెంకట్రాజం, వెంకటేశ్వర్లు, ఉమాపతి, రాజమౌళి పాల్గొన్నారు.

ప్రజా ధనం వృథా



పగలే వెలుగుతున్న వీధి దీపాలు

జనగామ: పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ధనాన్ని వృథా చేస్తున్నారని సామాజిక కార్యకర్త గణేష్ ఠాకూర్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వీధిలైట్లు పట్టపగలే వెలుగుతున్నాయని మున్సిపాలిటీ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరిగి అధిక కరెంటు బిల్లులు వస్తాయని, అలాగే ప్లాస్టిక్ వ్యర్థాలను కూడా ఎక్కడికక్కడే వదిలేస్తున్నారని అన్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. దీనిపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ సూచించారని చెప్పారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం



మంజూరు పత్రం అందజేస్తున్న శివరాజ్

జనగామ: రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. బుధవారం పట్టణంలోని 14, 15వ వార్డుల్లో పలువురు లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలు అందజేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, గాదెపాక రాంచందర్, అజమ్, మల్లోజు గిరి, సంజీవరెడ్డి, ఉదయ్‌కుమార్, సిద్దం శివ, శ్రీధర్, అభినయ్, అరవింద్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటాలి

చిల్పూరు: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బీజేపీ సత్తాచాటాలని, అందుకు ప్రతీ కార్యకర్త కేంద్రం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గంటె ఉపేందర్‌యాదవ్ అన్నారు. చిన్నపెండ్యాల గ్రామంలో బుధవారం దోమ రవీందర్‌రెడ్డి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు. వెంకటేశ్వర్లు, లింగమూర్తి,వెలిశాల శ్రీనివాస్, ఆకుల సాయికుమార్ సమ్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

● టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీరెడ్డి



మాట్లాడుతున్న ఝాన్సీరెడ్డి

దేవరుప్పుల: కాంగ్రెస్ ప్రజాపాలనలో రాజకీయాల కతీతంగా ఇంటింటా సంక్షేమ ఫలాలు అందిస్తున్న తీరుపై ఇంటింటా విషదీకరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఊరూరా కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి పాలకుర్తి ప్రజలు అసెంబ్లీ తరహాలో మరోసారి స్థానిక ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేందుకు కంకణ బద్ధులుగా పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల మాజీ అధ్యక్షుడు ఉప్పల సురేష్ బాబు, ,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సెల్ అధ్యక్షులు నాగరాజు, సజ్జన్, గణేష్, రసూల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వడ్లకొండ తార, మండల మహిళా అధ్యక్షురాలు భోగాల మాలతీ రెడ్డి, యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పోస్టుమార్టం గదిని ప్రారంభించాలి



నిరుపయోగంగా ఉన్న పోస్టుమార్టం గది వద్ద సీపీఎం నాయకులు

పాలకుర్తి: నియోజవకర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్మించిన పోస్టుమార్టం గదిని ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో పోస్టుమార్టం గదిని వారు సందర్శించి మాట్లాడారు. పోస్టుమార్టం గది అందుబాటులో లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన పోస్టు మార్టం గది ప్రారంభించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణంలో పారిశుద్ధ్యం లోపించిందని అన్నారు. సోమ సత్యం, మాసంపెల్లి నాగయ్య, మదార్, సంపత్ ఉన్నారు.

అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు



మహ్మద్ తహసీన్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

జనగామ రూరల్: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తే తగిన గుర్తింపు లభిస్తుందని ఎంఈఓ గురిజాల శంకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వడ్లకొండ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మహ్మద్ తహసీన్ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం బొగ్గారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాయిరాం కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ, టీపీటీఎఫ్ పూర్వ అధ్యక్షుడు ఎర్రంరెడ్డి నరసింహారెడ్డి తదితరులు హాజరై తహసీన్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ తహసీన్ విద్యాబోధనతోపాటు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారన్నారు. రెండు సార్లు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డును స్వీకరించి ఎందరికో ఆదర్శంగా తహసీన్ నిలిచారని కొనియాడారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు ఆయనను పూలమాల, మెమొంటో సత్కరించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ నామాల సంతోష రాణి, వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు మాధవిలత, రాజశ్రీ, రాజేశ్వర్, సుకన్య, నిమ్మ రామ్‌రెడ్డి, కవిత పాల్గొన్నారు.

కమీషన్ డబ్బులు ఇవ్వాలి

చిల్పూరు: రేషన్ డీలర్లకు కమీషన్ డబ్బులు వెంటనే ఇచ్చి ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కదారి జయపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పల్లగుట్ట గ్రామంలో బుధవారం సంఘం మండల అధ్యక్షుడు ఎడ్ల మల్లయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వాన్ని దేశంలోనే నంబర్–1గా నిలిపిన రేషన్ డీలర్లు కమీషన్ డబ్బుల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కంటి మూడు నెలల రేషన్ బియ్యాన్ని ప్రభుత్వ సహకారంతో ఒకే నెలలో 95 శాతం ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. ఇది డీలర్ల విజయం అయినా సరైన సమయానికి కమీషన్ డబ్బులు అందడం లేదన్నారు. ప్రతీ డీలర్ షాపులకు బియ్యం దిగుమతి, హమాలీ, ఇతర ఖర్చుల కోసం అప్పులు చేసి ప్రజలకు రేషన్ బియ్యం అందించారని అన్నారు. ప్రస్తుతం 5 నెలల కమీషన్ డబ్బులు రావాల్సి ఉందని, ప్రభుత్వం స్పందించి వెంటనే డబ్బులు అందేలా చూడాలని కోరారు.

ఇందిరమ్మ ఇళ్ల అవకతవకలపై విచారణ చేపట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేయించాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌కు స్థానిక బీఆర్ఎస్ నాయకులు బుధవారం వినతిపత్రం అందించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సందర్శనకు వచ్చిన ఏసీకి బీఆర్ఎస్ నాయకులు పెసరు సారయ్య, గట్టు శ్రీనివాస్, ప్రసాద్ వినతిపత్రం అందజేశారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



జనగామ రూరల్: కలెక్టరేట్ వద్ద గానుగుపహాడ్, చిటకోడూరు బ్రిడ్జిలు నిర్మించాలని కోరుతూ బ్రిడ్జి నిర్మాణ సాధన సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహారదీక్షలు కొనసాగుతున్నాయి. బుధవారం నాటికి దీక్షలు మూడోరోజుకు చేరుకున్నాయి. బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్, జేరిపోతుల శ్యామ్, పులి పవన్, దడిగే సందీప్, కొమురయ్య, నర్సింహులు, ఉమకాంత్, రమేష్, కిరణ్, రఘు, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



జఫర్‌గఢ్: మండల నూతన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రాజేష్‌రెడ్డిని కాంగ్రెస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, నాయకులు కుల్లా మోహన్ రావు, బుర్ల శంకర్, గాదెపాక సుధాకర్‌బాబు, డాక్టర్ మామిడాల సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

● తహసీల్దార్ వెంకటేశ్వర్లు



మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటేశ్వర్లు

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రతీఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని పాంనూర్ గ్రామంలో దళిత కాలనీలో బుధవారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అంటరానితనం, కుల వివక్ష తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టాన్ని ప్రతీ ఒక్కర గౌరవించాలన్నారు. అనంతరం దళిత కాలనీలో నెలకొన్న సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, శ్మశానవాటిక తదితర సమస్యల్ని కాలనీవాసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎస్సై మనీషా, ఎంపీఓ నర్సింగరావు, ఆర్ఐ సతీష్, దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు కలకోల యాదగిరి పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



5న కలెక్టరేట్ ఎదుట ధర్నా

జనగామ రూరల్: విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఆగస్టు 5న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు ఇప్ప రాంరెడ్డి, వజ్రయ్య అన్నారు. బుధవారం ఓబుల్‌కేశవాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ ప్రకటించి పెండింగ్ డీఏలను చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పింఛన్లు సక్రమంగా పంపిణీ చేయాలి



పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

బచ్చన్నపేట: చేయూత పింఛన్లు సక్రమంగా పంపిణీ చేయాలని ఎంపీడీఓ వెంకటమల్లికార్జున్ అన్నారు. బుధవారం తమ్మడపల్లి గ్రామంలో పింఛన్ల పంపిణీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయసు పైబడిన వారికి వేలిముద్రలు సరిగా పడవని, అలాంటి వారికి జీపీ కార్యదర్శి స్వయంగా డ్రా చేసి అందించాలని సూచించారు. గ్రామాల్లో వంద శాతం పింఛన్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నూకల సౌజన్య, పింఛన్‌దారులు పాల్గొన్నారు.



బారులుదీరిన వృద్ధులు

పింఛన్ల కోసం వృద్ధుల బారులు

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు అందించే చేయూత పింఛన్ల కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బుధవారం గంటల తరబడి బారులు తీరాల్సి వచ్చింది. పింఛన్లు అందించే సిబ్బంది వచ్చినప్పటికీ సాంకేతిక సమస్యలతో పంపిణీ తీవ్ర జాప్యమైంది. దీంతో వృద్ధులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బారులుదీరి నిలబడాల్సి వచ్చింది. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

విజయవంతం చేయండి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

జఫర్‌గఢ్ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆగస్టు 1వ తేదీన తలపెట్టిన మహాధర్నాను విజయవంతం చేయాలని ఆ సమితి నాయకుడు, డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం హిందీ పండిట్ల కాంప్లెక్స్ సమావేశంలో సంఘాల నాయకులు, ఉపాధ్యాయులతో కలిసి ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. సదానందం, నాగయ్య, సిరాజోద్దిన్, తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ ఎదుట రైతుల నిరసన



నిరసన తెలుపుతున్న రైతులు

పాలకుర్తి టౌన్: మండలంలోని వల్మిడి గ్రామంలో మూడు నెలల నుంచి విద్యుత్ అంతరాయంతో ఇబ్బందులు పడుతున్నామని బుధవారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు కొలుపుల సుధాకర్, గుండు శ్రీనివాస్, చేవెళ్లి మల్లయ్య మాట్లాడుతూ విద్యుత్ అంతరాయంతో వరి నాట్లు వేయడం నిలిచిపోయాయని, పలుమార్లు సమస్యను విద్యుత్ శాఖ ఏఈకి విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని కోరారు. రైతులు వాసురి అంజయ్య, చేవెళ్లి నర్సయ్య, గంట రాజు, శ్రీశైలం, పోలాస భిక్షం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు స్పాట్ అడ్మిషన్లు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ శివారు పల్లగుట్ట క్రాస్‌రోడ్డు సమీపాన ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ప్రవేశం పొందడానికి ఈనెల 31వ తేదీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ రఘుపతి ఒక ప్రకటనలో తెలిపారు. 2024–25 విద్యాసంవత్సరంలో 10వ తరగతి మొదటిసారి ఉత్తీర్ణత సాధించి 420కి పైగా మార్కులు వచ్చిన వారే స్పాట్ కౌన్సెలింగ్‌కు అర్హులని తెలిపారు. నల్గొండ రీజియన్, పూర్వపు వరంగల్ జిల్లా పరిధిలో చదివిన వారే అర్హులని పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న విద్యార్థులు గురువారం ఉదయం 9 గంటలలోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలో జరిగే స్పాట్ కౌన్సెలింగ్‌కు హాజరుకావాలన్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు స్పాట్ కౌన్సెలింగ్‌లో సర్టిఫికెట్ల పరిశీలన పూర్తవుతుందని, అనంతరం సంస్థ నిబంధనల మేరకు మెరిట్ ఆధారంగా విద్యార్థుల జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు.

3న దేవరుప్పుల కస్తూర్బాలో..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఇంటర్ సీట్ల ప్రవేశాలకు ఆగస్టు 3వ తేదీన స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రత్యేకాధికారి సుకన్య తెలిపారు. ఇంగ్లిష్ మీడియంలో బైపీసీ, ఎంపీసీ విభాగంలో ఖాళీలు ఉన్నందును 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలికలు తగు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8106916027 సెల్ నంబరును సంప్రదించాలని ఆమె సూచించారు.

పేకాట స్థావరాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసు దాడులు

పాలకుర్తి టౌన్: మండలంలోని చెన్నూరు గ్రామ శివారులో పేకాట స్థావరంపై మంగళవారం రాత్రి టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు ఎస్సై మేకల లింగారెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్టు చేసి రూ.60 వేలు నగదు, 12 సెల్ ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. అరెస్టు చేసిన వారిని కోర్టులో హాజరు పరిచామన్నారు. అరెస్టు అయిన వారిలో పాలకుర్తి మండలం చెన్నూరు, కొడకండ్ల మండలం రామవరం, సూర్యాపేట జిల్లా తొండ తిరుమలగిరి గ్రామాలకు చెందిన వ్యక్తులు ఉన్నారని తెలిపారు.

జయప్రదం చేయాలి

దేవరుప్పుల: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 5వ తేదీన ఉపాధ్యాయ సంఘాల కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాను జయప్రదం చేయాలని యుఎస్‌పీఎస్ మండల ప్రతినిధి ఎం.శ్రీనివాసాచారి పిలుపునిచ్చారు. కామారెడ్డి గూడెంలో జరిగిన తెలుగు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. మండల ప్రతినిధులు ఎస్.లక్ష్మణ్ జీ, ఉ.రమేష్, సత్తయ్య, జహంగీర్, ఎ.శంకరయ్య, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి ఎస్సీ కాలనీకి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు కొడిశాల రాము ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. కాగా, బుధవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బూర్ల శంకర్‌ముదిరాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల సాయం అందజేశారు.

చిన్నపెండ్యాలలో..

చిల్పూరు: చిన్నపెండ్యాల గ్రామానికి చెందిన చుక్క రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఇల్లందుల యాదగిరి బాధిత కుటుంబాన్ని పరామర్శించి బియ్యం, ఆర్థికసాయం అందజేశారు.

నేడు టీఎంకేఎంకేఎస్ మండల మహాసభ

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలో గురువారం నిర్వహించే మత్స్యకారుల, మత్స్యకార్మిక సంఘం (టీఎంకేఎంకేఎస్) మండల మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తరాల చంద్రబాబు, మునిగెల రమేష్‌లు కోరారు.